క్లుప్తంగా

సకాలంలో పనులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ దాస్

సోంపేట: పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీడీఓ రామారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, జేఈ రమేష్, ఏఓ భాస్కరరావు, హౌసింగ్ ఏఈ శివరాం, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయ ఆవరణలో తాగునీటి సౌకర్యం



తాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించిన అగర్వాలా

కంచిలి: మండల కేంద్రం కంచిలిలో కొలువై ఉన్న కంచమ్మతల్లి అమ్మవారి ఆలయం ఆవరణలో తాగునీటి సౌకర్యాన్ని మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ) చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. కంచిలికి చెందిన సంజయ్‌కుమార్ శర్మ(టిల్లు) కుటుంబం ఆర్థిక సహాయంతో దీనిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దాతలు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి కనిపించలేదా?



బమ్మిడి దుర్యోధనరావు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదంటూ టీడీపీ నేత లోకేష్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామంటూ వైఎస్సార్ సీపీ పలాస మండల అధికార ప్రతినిధి, చినంచల ఎంపీటీసీ సభ్యుడు బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు నేతృత్వంలో రోడ్ల విస్తరణ, కిడ్నీ రీసెర్చ్‌సెంటర్, ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు తదితర అభివృద్ధి పనులు కనిపించ లేదా అని ప్రశ్నించారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



జగదీష్‌కు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: కోటబొమ్మాళి మండలం చిన్నహరిశ్చంద్రాపురం గ్రామానికి చెందిన ఉప్పాడ జగదీష్‌కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2,20,000 చెక్కును మంగళవారం టెక్కలిలో ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీ పూజారి సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, నాయకులు బగాది దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం



చంద్రమోహన్‌కు చెక్ అందజేస్తున్న దృశ్యం

మందస: మండలంలోని అంబుగాం గ్రామానికి చెందిన తిరునగరి షణ్ముఖప్రియ ఇటీవల మరణించారు. శివాని డ్వాక్రా గ్రూప్‌లో ఆమె సభ్యురాలు. దీంతో ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి పథకం కింద రూ.2 లక్షలు మంజూరు కావడంతో మృతురాలి భర్త చంద్రమోహన్‌కు మంగళవారం సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు, హరిపురం ఏపీజీవీబీ మేనేజర్ విజయ్‌తేజ చెక్ అందజేశారు. క్యాషియర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

20 నుంచి క్రికెట్ టోర్నమెంట్

మందస: మండలంలోని సిద్దిగాం పంచాయతీ పింపిడియా గ్రామంలో ఈ నెల 20 నుంచి శ్రీరామలింగేశ్వర క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.15వేలు, రూ.8వేలతో పాటు షీల్డులు అందజేస్తామని, ఈ నెల 19లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పూర్తి వివరాలకు 81791 17044, 8466991785 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: సచివాలయం పరిధిలో అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకం రాలేదని మాట రాకూడదని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజవకర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి, కోటబొమ్మాళి మండలాల పరిధిలోని గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో మంగళవారం టెక్కలిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పథకాలు అందుతున్నాయని, ఇటువంటి వ్యవస్థను కొనసాగించాలంటే మళ్లీ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, నాయకులు చింతాడ గణపతి, పి.చంటి, టి.కిరణ్, కె.అజయ్, పి.వైకుంఠరావు, వి.శ్రీధర్‌రెడ్డి, ఎస్.శంకర్, బి.తులసీరావు, జీ.వి.రెడ్డి మాష్టారు, నర్సింగ్ నాథ్ సాబతో, జి.గురునాథ్ యాదవ్, హెచ్.వెంకటేశ్వరరావు, బి.ఢిల్లేశ్వ ్రరావు,అనంతయ్య, డి.కూర్మారావు, డి.పోలయ్య, బి.గోపాల్, ఆర్.కృష్ణారావు, వి.అశోక్, బి.మల్లేశ్వ్రరావు, జె.తిరుమలరెడ్డి, డి. గోపి వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మేలు



అరకబద్రలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురంరూరల్/కంచిలి/పలాస/వజ్రపుకొత్తూరు: రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం మండలం అరకబద్ర, కంచిలి మండలం కొల్లూరు, పలాస మండలం కేదారిపురం, వజ్రపుకొత్తూరు మండలం సైనూరులో వైద్య శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎంపీపీ బోర పుష్ప, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, సర్పంచ్ అట్టాడ గోవిందరావు, ఎంపీడీఓ మెట్ట వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

బొడ్డురాలమ్మకు ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కవిటి: మండలంలోని బి.గొనపపుట్టుగ పంచాయతీ లొట్టిపుట్టుగ - పత్రిపుట్టుగ గ్రామదేవత బొడ్డురాలమ్మ అమ్మవారిని శ్రీకాకుళం జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పిరియా విజయ, స్థానిక సర్పంచ్ బద్రి ప్రకాష్‌లను దుశ్శాలువలతో సత్కరించారు. అనంతరం లొట్టి పుట్టుగ, పత్రిపుట్టుగ, బంజుపుట్టుగ, తడకపుట్టుగ గ్రామాల్లో అభివృద్ధి ఆమె శంకుస్థాపన చేశారు.

సేవలే గుర్తింపునిస్తాయి



జానకిరామయ్యను సత్కరిస్తున్న చైర్మన్ గిరిబాబు



కృష్ణవేణిని సత్కరిస్తున్న అధికారులు

కాశీబుగ్గ: ఏ ఉద్యోగికైనా సేవలే గుర్తింపునిస్తాయని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు అన్నారు. మెప్మా విభాగంలో మంగళవారం సీఎంఎం జానకిరామయ్యను సిబ్బంది, ఆర్‌పీలు సన్మానించారు. అనంతరం మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్‌కుమార్ శాఖాపరమైన సేవలను కొనియాడుతూ సత్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ టి.నాగేంద్రకుమార్, పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్‌కుమార్, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పిన్నింటి మోహనరెడ్డి, సోషల్ స్పెషలిస్ట్ చెల్లూరు మల్లేశ్వరరావు, డబ్బీరు నాగు, జగన్ పాల్గొన్నారు.

పలాస ప్రభుత్వ బాలికల వసతి గృహ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.కృష్ణవేణిని మంగళవారం ఏబీసీడబ్ల్యూఓ జి.బాలముకుందరావు సత్కరించారు. గణతంత్ర దినోత్సవం నాడు కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకోవడం గర్వ కారణమన్నారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓలు నీలాపు ఉపేంద్రరెడ్డి, బి.రవికుమార్, టి.కోదండరావు, జి.గురువులు, వి.తేజశ్విని, నారాయణ, కాంతారావు, టి.అప్పారావు, కృష్ణారావు పాల్గొన్నారు.

ఉపాధి పనులతో ఆర్థిక భరోసా



ఉపాధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: గ్రామస్థాయిలో ఉన్న చిన్నసన్నకారు రైతుల కోసం ఉపాధి హామీ పథకంలో భాగంగా వరదగట్ల నిర్మాణం చేపట్టడం వల్ల రైతులకు, వేతనదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. లండారపుట్టుగ పంచాయతీలోని రైతుల కొబ్బరితోటల్లో మంగళవారం ఉపాధిహామీపథకంలో భాగంగా ఫ్లడ్‌బండ్స్ పనుల్ని ప్రారంభించారు.

ఈ పనుల ద్వారా వేతనదారులకు రూ.10 లక్షల మేర వేతనాల రూపంలో అందనుందని ఎమ్మెల్సీ తెలిపారు.


రమేష్‌నాయుడు వ్యాఖ్యలు హాస్యాస్పదం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నందిగాం: మండలంలో వైఎస్సార్ సీపీ నిర్వహించిన ఒక్క సమావేశానికైనా రాని పైల రమేష్‌నాయుడు, ఆయన భార్య ఇందిరమ్మ వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశానని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, నాయకులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ పెద్దబాణాపురంలో వార్డు మెంబరుగా గెలవలేని రమేష్‌నాయుడు పంచాయతీ ఎన్నికల ముందు తమ పార్టీ నేత దువ్వాడ శ్రీనివాస్‌ను బతిమాలి పార్టీలోకి వస్తే సర్పంచ్‌గా గెలిచారని గుర్తుచేశారు. అనంతరం వైజాగ్ వెళ్లిపోయి ఇక్కడి పంచాయతీని గాలికొదిలేసి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్‌లను విమర్శించే స్థాయి రమేష్‌నాయుడుకు లేదన్నారు. టీడీపీ నాయకులకే కండువాలు కప్పి పార్టీలో చేరినట్లు కలరింగ్ ఇచ్చుకుంటున్నారని విమర్శించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, మండల ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగారావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి



సమీక్షలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్

కోటబొమ్మాళి: వెలుగు-ఐకేపీ సిబ్బంది, ఎంఎంఎస్ కార్యవర్గ సభ్యులు పథకాల అమలులో మంచి ఫలితాలు సాధించాలని డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం కోటబొమ్మాళి ఐకేపీ కార్యాలయంలో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగామ, కోటబొమ్మాళి, సారవకోట మండలాల ఏపీఎంలు, సీసీలు, ఎంఎంఎస్ సభ్యులతో సమీక్షించారు. వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు, ఉన్నతి, బ్యాంకు లింకేజీ, సున్నావడ్డీ పథకాల అమలుపై ఆరా తీశారు. సమావేశంలో డీపీఎంలు సీహెచ్ రామ్మోహనరావు, కె.మోహనరావు, ఏసీ ఎస్.శ్రీరాములు, ఏపీఎం కె.రాము, సీసీలు రామకృష్ణ, భుజంగరావు పాల్గొన్నారు.

కులగణన సర్వేపై ఆరా



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ

కాశీబుగ్గ: టెక్కలి, పలాస డివిజన్‌ల పరిధిలో గ్రామ/వార్డు వలంటీర్లు నిర్వహించిన కులగణనపై డివిజినల్ డెవలప్‌మెంట్ అధికారి(డీఎల్‌డీఓ) ఎల్.అలివేలుమంగ మంగళవారం ఆరా తీశారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

రాధాకృష్ణ మాస్టారు మృతికి సంతాపం



కవిటి: రాజపురం గ్రామపెద్ద, మూడున్నర దశాబ్దాలు ఉపాధ్యాయుడిగా విశేష సేవలందించిన రిటైర్డ్ టీచర్ రాధాకృష్ణ పాఢి మృతి తీరని లోటని గ్రామస్తులు పేర్కొన్నారు. మంగళవారం రాజపురంలోని తన నివాసంలో రాధాకృష్ణ మృతిచెందారు. ఈయన కుమారుడు శివరాంప్రసాద్ పాఢి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. రాధాకృష్ణ మృతి పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు.

'ఆదిత్య'కు ఐఎస్‌టీఈ అవార్డు



అవార్డు అందుకుంటున్న నాగశేషు

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు ప్రఖ్యాత ఐఎస్‌టీఈ(ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) అవార్డు వరించినట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ నెల 12న కర్ణాటకలోని హెచ్‌కెఈఎస్ పీడీఏ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన 52వ జాతీయ అధ్యాపక సదస్సులో భాగంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ప్రతాప్ సిన్హా, కాకాసా దేశాయ్, ఏపీ సెక్షన్ చైర్మన్ ప్రొఫెసర్ జి.రంగ జనార్దన్, కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఆదిత్య ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ టి.నాగేశు ఈ అవార్డును అందుకున్నారు.

కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి

వజ్రపుకొత్తూరు రూరల్: బాతుపురం గ్రామానికి చెందిన యువకుడు చెల్లూరు అజయ్(26) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ కుటుంబానికి చేదోడుగా ఉన్న అజయ్ మృతితో తల్లిదండ్రులు జోగారావు, నీలవేణి విషాదంలో మునిగిపోయారు.

శివలింగానికి కిరణ స్పర్శ



శివలింగాన్ని తాకుతున్న సూర్యకిరణాలు

కాశీబుగ్గ: పలాస పట్టణంలోని ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం శివలింగాన్ని సూర్యకిరణాలు తాకాయి. ఏటా మాఘమాసం ప్రారంభంలో కిరణ స్పర్శ ఆనవాయితీగా వస్తోందని స్థానికులు మల్లా భాస్కరరావు తెలిపారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు.

ఘనంగా కుంభసంక్రమణ పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఇచ్ఛాపురం: స్థానిక స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కుంభసంక్రమణ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, తైలమర్దన, కుంకుమ పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

రోడ్డు పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

కంచిలి: రహదారుల నిర్మాణంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. అంపురం పంచాయతీ ఎన్.ఎం.పురం కాలనీ గొర్జి వీధిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.5లక్షలు అంచనా వ్యయంతో సీసీ రోడ్డు పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పార్టీ నేతలు మద్ది అప్పారావు, ఆదినారాయణ, దుర్గాసి ధర్మారావు పాల్గొన్నారు.

ప్రతిభాపరీక్షలో చినబడాం విద్యార్థి ప్రతిభ



మల్లా ప్రణీత్‌కుమార్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని చినబడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి మల్లా ప్రణీత్‌కుమార్ ఈఈఎంటీ (ఎడ్యుకేషన్ ఎఫిషియన్సీ మెరిట్ టెస్ట్-2024)లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. రాష్ట్రస్థాయిలో 10వ తరగతి విద్యార్థుకు రెండు స్థాయిల్లో నిర్వహించిన ఈ పరీక్షలో సుమారు తొమ్మిది వేల మంది విద్యార్థులు పాల్గొనగా ప్రణీత్‌కుమార్ మొదటి ర్యాంకు సాధించి విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థిని హెచ్‌ఎం సీహెచ్ ఉషారాణి, ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు, మన్మధరావు, జగదీశ్వరరావు, దుర్గారావు, షణ్ముఖరావు, గోవిందరాజులు, బమ్మిడి షణ్ముఖరావు, జయలక్ష్మి, లక్ష్మిబాయి, పాఠశాల సిబ్బంది మంగళవారం అభినందించారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం



పోలేరు గ్రామస్తులతో సమావేశమైన పిరియా సాయిరాజ్

కంచిలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందుతాయని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. కంచిలి మండలం పోలేరు పంచాయతీలో స్థానికులతో మంగళవారం సమావేశమయ్యారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, జేసీఎస్ కన్వీనర్ సురేష్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, స్థానిక నేతలు తిరుపతి, సంతోష్ కుమార్, సీతారాం పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని నియోజక ఎన్నికల అధికారి, డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన్ దొర అన్నారు. మంగళవారం ఇచ్ఛాపురం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో డీటీ సదాశివుని గురుప్రసాద్, ఎన్నికల డీటీ బి.శ్రీహరి, రాజకీయ నాయకులు దక్కత నూకయ్యరెడ్డి, ప్రకాష్ పట్నాయక్, రాపంత్ని చిట్టిబాబు, సదానందరౌళో, కాళ్ల ధర్మారావు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు డొంకూరు విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులు వీరే

ఇచ్ఛాపురం రూరల్: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జాతీయ క్రీడా పోటీలకు ఇచ్ఛాపురం మండలం డొంకూరు ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని కోచ్ వజీర్ అహ్మద్ మంగళవారం తెలిపారు. అండర్ -14 ట్రయాథ్లిన్ బాలికల విభాగంలో టి.వినీత, 600 మీటర్ల పరుగు అండర్-16 బాలికల విభాగంలో టి.జయలక్ష్మి, హైజంప్ అండర్-16 బాలురు విభాగంలో డి.విష్ణులు జిల్లా తరఫున పాల్గొంటారని పేర్కొన్నారు. వీరిని మంగళవారం వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ బుద్ధ కల్యాణ్, ప్రధానోపాధ్యాయురాలు జి.సరోజిని అభినందించారు. పాఠశాల తరఫున రూ.2,500 నగదు అందజేశారు.

సైనికుల్లా పనిచేస్తే విజయం ఖాయం



మాట్లాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మందస: వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తే విజయం ఖాయమవుతుందని ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు అన్నారు. మందసలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమన్నారు. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సీదిరి అప్పలరాజును గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీటీసీ కంచిబెహరా, సీనియర్ నాయకులు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, గిన్ని తిరుపతిరెడ్డి, శానాపతి కిషోర్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, పత్రి లచ్చన్న, జినగ భైరాగి, కొండల ఢిల్లేశ్వరరావు, యర్నాగులు శ్రీనివాసరావు, సుగ్గు కోటి, కొయిల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

వజ్రపుకొత్తూరు రూరల్: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు అన్నారు. చినవంకలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై మంత్రి సీదిరి గెలుపు కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో బూత్ కన్వీనర్ దువ్వాడ మధుకేశ్వరరావు, పార్టీ నాయకులు బగాది శ్రీకాంత్, బగాది గణేశ్వరరావు, రెయ్యి శ్రీను, సైని కేశవరావు, రమేష్ పాల్గొన్నారు.

కొలతలు తక్కువ.. చెల్లింపులు ఎక్కువ



కేశుపురం ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పీడీ చిట్టిరాజు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని 21 పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల్లో కొలతలు తక్కువ, పేమెంట్లు ఎక్కువ జరిగినట్లు తమ సిబ్బంది గుర్తించినట్లు స్టేట్ రిసోర్స్‌పర్సన్ బోక దాసు అన్నారు. మంగళవారం ఇచ్ఛాపురం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో డీఆర్పీలు పలు అంశాలను అధికారుల ఎదుట వెల్లడించారు. ఈదుపురం, కొఠారీ, బూర్జపాడు పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల్లో అధిక సంఖ్యలో కొలతల్లో తేడాలున్నాయని, మరో 16 పంచాయతీల్లో మస్టర్లు దిద్దుబాటులు, వేలు ముద్రలు, సంతకాలు లేనట్లు గుర్తించామని చెప్పారు. చెరువుల వద్ద నాటాల్సిన కొబ్బరి మొక్కలు ఒకటి, రెండు చోట్ల తప్పా ఎక్కడా పూర్తి స్థాయిలో లేవని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో మండపల్లి, లొద్దపుట్టి పంచాయతీల్లోని గ్రామ సచివాలయాలు నిర్మాణాల్లో కొలతలు తేడాగా ఉన్నాయన్నారు. పీడీ జి.చిట్టిరాజు మాట్లాడుతూ సామాజిక తనిఖీల్లో గుర్తించిన వాటిపై ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సంబంధిత అధికారులతో రికవరీ చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, విజిలెన్స్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఏపీడీ అమ్మినాయుడు, క్లస్టర్ ఏపీడీ చల్లా శ్రీనివాసరావు రెడ్డి, ఎంపీడీఓ వైవి రాజేంద్రప్రసాద్, ఏపీఓలు పి.శ్రీనివాసరావు, కె.భాస్కరరావు పాల్గొన్నారు.

పని మీద ఆసక్తి లేకపోతే తప్పుకోండి..

టెక్కలి: జాబ్‌కార్డుదారులకు పూర్తి స్థాయిలో పని కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేసిన వస్‌ఫర్ జీపీపై ఉపాధి హామీ సిబ్బందికి కనీసం అవగాహన లేకపోతే ఎలా అని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు అసహనం వ్యక్తం చేశారు. టెక్కలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదికను మంగళవారం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి టెక్కలి మండలంలో చేపట్టిన 1693 ఉపాధి పనుల వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ఏపీడీ ఎం.శైలజ, అంబుడ్స్‌మెన్ అధికారులు, డీపీఓ లోవరాజు, క్వాలిటీ కంట్రోల్ అధికారి కె.గోవింద్, ఎంపీడీఓ విజయలక్ష్మి తో పాటు టీఏ, ఎఫ్ఏ, ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీ లు పాల్గొన్నారు.

ఇంటింటికి తాగునీరే లక్ష్యం



బోరుబావికి భూమిపూజ చేస్తున్న పేరాడ తిలక్

నందిగాం: ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యమని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. నరేంద్రపురంలో మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేస్తున్న బోరుబావికి మంగళవారం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో మండలంలో ఎక్కడా తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తుంగాన శాంతారావు, గరికి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.